Regd. No. H. N. 18

50th Year of Publication స్వర్ణోత్సవ సంవత్సరం
విడిప్రతి 50 పైసలు
శుక్రవారం 21-9-1979

Grams XEROX
జెరాక్స్ (ఫోటోస్టాట్)
ఫోటో ప్రింటింగ్ సర్వీస్
ఫోన్ : 640
Rtn. డి. సి. హరిబాబు
రాధా థియేటర్ దగ్గర - నెల్లూరు
దస్తావేజులు, మార్కు-లు జాబితాలు, ప్రాంసరీనోట్లు, లైసెన్సులు, ప్లానులు, రేడియో డయాగ్రాములకు కాపీలు తీసియివ్వబడును.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపుటి 50 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 37

విజయదశమి శుభారంభంతో
శ్రీ శివా కాన్వెంటు
ఇంగ్లీషు మీడియం
బృందావనం - నెల్లూరు
16-8-79 తేదిన ప్రారంభించబడినది. L.K.G. U.K.G. తరగతులలో విద్యార్థులకు ప్రవేశము కలదు.
కె. విమల బి.ఎ., బి.ఎడ్.
కరస్పాండెంటు.

# తమ్ముడితో వెంగళరావే పోటీచేస్తాడా?

## ఈసారి పోరాటం ఇందిరాగాంధీతో కాదట- చెన్నారెడ్డితోనే నట!

సంచలనాత్మక దృష్టితోకాని, పాఠకులను ఆకర్షించాలనే అభిప్రాయంతోకాని, ఇస్తున్న శీర్షికకాదిది. మధ్యంతర ఎన్నికలలో శ్రీ వెంగళరావు ఇందిరాకాంగ్రెస్‌ను ఓడించుటలో ఎంతటి తీవ్రమైన కృషిని అవలంబిస్తున్నారో, ఎంతగా మునిగివున్నారో సూచించడమే పై శీర్షిక ఉద్దేశ్యం.

తాను ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షతను స్వీకరించడమేకాదు, రాష్ట్రంలో ప్రతిపక్షం సమైక్య పోరాట రథసారధ్యం కూడా ఆయనే వహిస్తున్నారు. రాష్ట్రంలో ప్రతిపక్ష అభ్యర్థుల నిర్ణయ బాధ్యతను కూడా దాదాపు ఆయనే వహిస్తున్నట్లుంది జనతా (ఎస్) కు చెందిన ఒకరిని తన అభ్యర్థిత్వ విషయం అడుగగా, ఆ బాధ్యత వెంగళరావుగారికి వదిలాను అన్నాడు. దానివల్ల అభ్యర్థుల నిర్ణయంలోకూడా ఆయన కీలకమైనపాత్ర వహిస్తున్నారనుకోవలసి వస్తున్నది. అంతే ఇందిరాగాంధీతో పోరాటానికి, రాష్ట్రంలో అన్ని ప్రతిపక్ష పార్టీలు కలిసి ఆయనకు నాయకత్వం కట్టబెట్టారేమోననుకున్నా తప్పుకాదనిపిస్తుంది

మా రాజకీయ పరిశీలకుడు

ప్రతిపక్షాలన్నిటిని సంఘటిత పరచడంలో ఆయనదే ప్రధానపాత్ర.

ఈ సందర్భంలో ఉత్పన్నమైన దే వెంగళరావు గారి పోటీ ఉదంతం. ఖమ్మంలో నేరుగా ఆయనే అభ్యర్థిత్వాన్ని స్వీకరిస్తాడనికాదు. ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థి కాబోయే తన తమ్ముడు శ్రీ జలగం కొండలరావుకు సరిపడ్డ ప్రత్యర్థి లభ్యం కాకుంటే, వెంగళరావుగారే తీకొన వచ్చునని వదంతి. దీన్ని నమ్మటానికిగాని కాదనటానికిలేదు. ఈ ప్రస్తావన బెంగుళూరులో వచ్చినట్లుంది ఇందిరాకాంగ్రెస్‌మీద ద్వేషం పెంచుకున్న కారణంతో వెంగళరావుగారే ఆ విధంగా వెలిబుచ్చారేమో ననిపిస్తుంది.

ఇందిరా కాంగ్రెస్‌ను దెబ్బ తీయడానికి ఆయన దేనికైనా సిద్ధమనే విషయాన్ని ఈ వృత్తాంతం చాటుతుంది.

లోక్‌సభ ఎన్నికలంటే సాధారణంగా దేశ సమస్యలు ప్రస్తావనకు రావాలి, చర్చనీయాంశాలు కావాలి కాని మనరాష్ట్రానికి సంబంధించినంతవరకు దేశ విషయాలను కాని, ఇందిరాగాంధీని కాని సమస్యలు చేయదలచుకోవడం లేదని: ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డిని వ్యక్తిగతంగాను, ప్రభుత్వ పరంగాను దుయ్యబట్టడమే కార్యక్రమంగా చేపట్టదలచారని, ఆవిధంగా ఒక నిర్ణయంకూడా జరిగిందని తెలుస్తున్నది తుఫాను సహాయ కార్యక్రమాలను ఒక ప్రధాన ఎలక్షన్ సమస్యను చేయదలచారట. అంటే రాష్ట్రస్థాయిలో ఒక అభిపక్షం వ్యవహరించ బోతున్నదన్నమాట.

ఇది రాజకీయ దివాలాకోరుతనానికి నిదర్శనంగా వుంటుంది కాని, మరొకటి కాదు. దేశస్థాయిలో వేదిక లేనపుడు ఈ స్థాయికి దిగజారవలసి వస్తుంది. ఇప్పుడదే జరుగుతున్నది. కాంగ్రెస్ బెంగుళూరులో ఆత్మహత్య చేసుకున్నది. వేరే పార్టీకి చెందినవారు అధ్యక్షులు, ఇంకోపార్టీవారు 'నతకుడు'. విగ్గుమూలిన ఈ నిదానానికి ప్రజలముందుకొచ్చి ఏమిచెప్పుకొంటారు? తెంచుకున్నరేళ్ళ పాలనలో జనతా గబ్బుపట్టింది, దేశానికి అరిష్టంగా పరిణమించింది; ఆపార్టీ ప్రజలకు ఏమి చెప్పుకుంటుంది. అస్తిరత్వానికి పేరుతెచ్చి విద్రోహానికి, అవకాశవాదానికి ప్రతీకగా ప్రఖ్యాతిగన్నది జనతా (ఎస్). ప్రజలకు వాళ్ళేమి సంజాయిషీ చెప్పకుంటారు? గత పర్యాయంవలె ఇందిరాగాంధీని, ఎమర్జెన్సీని సమస్యలేవే వీలులేదు జనతా పాలనతో విసుగుచెందిన జనం, ఆమెను దేశరక్షకురాలుగా పరిగణిస్తున్నారు. ఇక ప్రతిపక్షాలకు మిగిలింది ముఖ్యమంత్రి చెన్నారెడ్డి, తుఫానివిషయం. వాటిని పార్లమెంటు ఎన్నికల సమస్యలు చేయడం ఎంత దిగజారుడో, వాటివల్ల లాభంకలుగుతాయని ఆశించడం అంతే అవివేకమనిపిస్తుంది. ఇంతకూ తీర్పు చెప్పవలసింది ప్రజలుగదా! ★

# నెల్లూరు సీటుకు ఒకవిద్యావేత్త?

నెల్లూరు పార్లమెంటు సీటుకు ఒక విద్యావేత్త ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థి కావచ్చునని ఒక ధృవపడనివార్త. అతను నెల్లూరువారు కాకపోయినా మన జిల్లాకు సుపరిచితుడని, వ్యక్తిగా చాలమంచివాడని ఆ వార్తాహరుల భోగట్టా. అతని అభ్యర్థిత్వం మాట నిజమైతే, నెల్లూరు సీటు గౌరవం పెరుగుతుందని, హుందాతనం వస్తుందనికూడా వారి వ్యాఖ్య.

ఆ అభ్యర్థి పేరుమాత్రం ఆ వర్గాలవారు వెల్లడించడంలేదు. దీన్నిబట్టి కామాక్షయ్యగారి అభ్యర్థిత్వం అనుమానాస్పదమా అనుకోవలసి వస్తున్నది. కాని రెవెన్యూ మంత్రి జనార్దనరెడ్డిగారు మాత్రం అభ్యర్థి శ్రీ కామాక్షయ్య నని ఈ విలేఖరితో అన్నాడు. తనకోకూడా అదేఅభిప్రాయం వెలిబుచ్చినట్లు పలువురు ఈ విలేఖరికి

పార్లమెంటు ఎన్నికల రంగం

చెప్పారు. ఆఖరుకు ఇదే నిలుస్తుందో, అదే ఖాయమవుతుందో చూడాలి. ఇందిరా కాంగ్రెస్‌కు సంబంధించినంతవరకు ఇతర అభ్యర్థుల ప్రస్తావన అనవసరమేమోననిపిస్తుంది.

ప్రతిపక్షాల అభ్యర్థి ఎవరైంది ఇంకా తేలినట్లులేదు. అందరూ కలిసి ఒక అభ్యర్థిని పెడతారా, లేక ఇద్దరవుతారా అనేది కూడా తెలియడంలేదు ఈ స్థానాన్ని మార్క్సిస్టులను తీసుకోమన్నారని, వారు అందుకు సుముఖంగాలేరని తెలుస్తున్నది. స్వర్గా వేమయ్యగారి అభ్యర్థిత్వం అట్లనే వుంది ఆఖరుకు ఆయనే ప్రతిపక్షం ఐక్య అభ్యర్థి అవుతారా?

ప్రతిపక్షాలంటే జనతాపార్టీ అందులో వుంటుందో లేదో తెలియడంలేదు. దాన్ని కూడా ఐక్య సంఘటనలో చేర్చడానికి ప్రయత్నాలుమాత్రం తీవ్రంగా జరుగుతున్నట్లున్నాయి అవి సఫలమవుతాయో, విఫలమవుతాయోకాని, నెల్లూరులో మాత్రం శ్రీ ఇందూరు పల్లి రమణయ్య తనకు జగ్జీవన్‌రాం వాగ్దానం చేశాడని చెప్పుకుంటున్నాడట. రమణయ్యకు రాంగారితో ఏదైనా పరిచయముంటే అది రాజకీయమైందికాదు, కులానికి సంబంధించినదై వుంటాలి. 1977లో కూడా జగ్జీవన్‌రాం ద్వారా కాంగ్రెస్ టిక్కెట్టుకు ప్రయత్నించాడు; పేరుకాలేదు, సరుకోమని రాంగారు సలహా ఇచ్చారట. రమణయ్యగారే అప్పుడు ఆమాట మాతో అన్నారు కాని ఆనాడు రమణయ్య ఆయన సలహా పాటించలేదు. స్వతంత్రంగా పోటీ చేశాడు. ఆ సభ ఏ ఎన్నికొచ్చినా ఆయన పర్మనెంటు ఆర్జిస్తునుకొంది.

—కొరవ 6 వ పేజీలో

రాధా-మాధవ్
ప్రేక్షకులకు గమనిక
23-9-79 నుండి రాధా-మాధవ్‌లో
ప్రతిరోజూ ఉ 10.30 గంటలకు
ప్రత్యేకంగా ఉదయం ఆటలు
ప్రదర్శింపబడును.
ప్రారంభచిత్రం : ఆత్మగౌరవం

PHONE : 1843
ఏ చదువు లేకున్నా డైరెక్టుగా
B. A. / B. Com లకు Appear కావచ్చు
7th Class, 8th Class వాళ్లుకూడా
సులభముగా పాస్‌కాగలరు.
1979 RESULTS
36 మందికి 35 మంది కృతార్థులైరి.
పోస్టల్ ట్యూషన్‌కూడా కలదు.
Jr. Inter, English, Maths
క్లాసులు ప్రారంభమైనవి.
✳
రాజు ట్యుటోరియల్స్
H. O.
Near : V. R. COLLEGE
NELLORE.
BRANCH
Opp : FISH MARKET
NELLORE.

# తెలుగుతెరకు తమిళ గ్లామరే గతి!

సుజాత అనే మలయాళతార తెలుగు పరిశ్రమకు పరిచయం కాబోతుంది. బాలచందర్ 'గుప్పెడు మనసు', దాసరి నారాయణరావు 'గోరింటాకు' 'ఏడంతస్తుల మేడ' ల్లో ఈ అమ్మాయి ప్రధాన భూమికలు ధరిస్తూంది. తమిళంలో మంచిగ్లామర్ ఉన్న సుజాత తెలుగులోకూడా పేరు ప్రతిష్ఠ లార్జించగలదని ఆశిస్తున్నాము.

నిజానికి ఈరోజు తెలుగు చిత్రపరిశ్రమలో తమిళతారలదే పైచేయిగావుంది. వాణిశ్రీ వంటి తారలు కాస్త మరుగైపోవడంతో, జయసుధ, జయచిత్ర వగైరాలు ఇప్పుడిప్పుడే పాతబడిపోవడంతో కొత్తతారల అవసరం మునుపటికంటే ఇప్పుడు ఎక్కువగా ఏర్పడింది.

ఈ అవసరం ఏర్పడడం తప్పనిసరి. ఇది గ్లామర్ లోకం. అమ్మాయిల గ్లామర్ ను వ్యాపారార్థం వినియోగించుకోవడం ఇక్కడ మామూలు. ఎంత గ్లామర్ తార అయినా కొన్నాళ్ళకు మొహం మొత్తడం ఖాయం కాబట్టి, ప్రేక్షకులకు నిత్యనూతనత్వాన్ని సరఫరాచేసి ఆకర్షించాలని నిర్మాతలు తాపత్రయపడడం సహజం. అందుకు కొత్త ముఖాలను తేవాలి. సరికొత్తముఖాలను పరిచయం చేయడంలో కొంత రిస్కువుంది. ప్రేక్షకులకు నచ్చుతారోలేదో తెలియదు. తమిళంలోనో మలయాళంలోనో విజయవంతంగా నడిచిన చిత్రాన్ని తెలుగులో పునర్నిర్మించడంలో ఎంతటి సౌలభ్యం, సౌకర్యం వుందో, అదేవిధంగా తమిళరంగంలోనో, మలయాళరంగంలోనో గ్లామర్ తారగా స్థిరపడిన నటిని తెలుగుతెరకు తెచ్చుకోవడంలోని 'గ్యారంటీ'ని నిర్మాతలు పసిగట్టారు. తమిళులకు, మలయాళీలకు నచ్చిన గ్లామర్ తెలుగువారికి నచ్చకపోదుగదా?

నచ్చకపోదని ఇప్పటికే కొందరుతారలు నిరూపించారు. తమిళంలో బాగా పేరుసంపాదించుకొన్న గ్లామరుతారలు- శ్రీప్రియ,

oooooooooooooooooooooooooo

## నిజం

సింహాసనమంటు నొకట చూపిస్తారు
సత్రియ లీజమంటు హారలుకొ ప్పేస్తారు
దాదాయిజాలు దడదడలు చేస్తారు
నిజంచెప్పి చావలేక దాటేస్తారు।

_ఉరుబిండి వేంకటసుబ్రహ్మణ్యశాస్త్రి.

oooooooooooooooooooooooooo

గీత, దీప వగైరాలు తెలుగులోకివచ్చి తమగ్లామర్ ను తెలుగువారికీ యధాప్రకారం సరఫరాచేశారు. జ్యోతిలక్ష్మి, జయమాలిని సరేసరి. ఇప్పుడిప్పుడే సీమ దిగుమతి అవుతూంది.

మొత్తమ్మీద తెలుగుతెరకు స్థానిక తారలు లేనన్ని కొరత తమిళ మలయాళ చిత్ర రంగాలు తీరుస్తున్నాయి. పైగా జయచిత్ర, లత వగైరా తెలుగు అమ్మాయిలకు తెలుగులో కంటె తమిళంలోనే గిరాకీ ఎక్కువగా ఉంది. జయచిత్ర తమిళరంగంలోనుంచేకదా తెలుగులోకి వచ్చింది?

ఐతే ఇంతకూ తెలుగు దేశంలో అందమైన అమ్మాయిలు లేరా? _ అంటే ఉన్నారు. కానీ, అన్వేషించే వారేరి? వర్ధించిన విస్తరి ముందుకు పోవడంలోని ఆనందం. సులువు స్వంతంగా వండుకొని వడ్డించుకోవడంలో లేదుకదా! అందువల్ల తెలుగు అమ్మాయిలకు ప్రతిభకు గుర్తింపు లభించడం లేదు. ఐతే బాపు వంటి దర్శకులు తెలుగు అమ్మాయిలనే పట్టుకొస్తున్నారు. బాపు దాదాపు ప్రతి చిత్రంలోను ఒక క్రొత్త తెలుగు అమ్మాయిని పరిచయం చేశారు. సంగీత, జ్యోతి తదితరులు బాపు బొమ్మలే. మన వూరి పాండవులు' లో మాత్రం తమిళ గీతను పరిచయం చేశారు.

ఏమైనా అచ్చమైన తెలుగుఅమ్మాయిలలోని తెలుగుదనం ఈ అరువు సరుకులో ఉండదుకదా?

## సినిమా

### చివరకు మిగిలింది?

అడవిరాముడు, పొట్టేలు పున్నమ్మ, శ్రీరామబంటు వగైరా చిత్రాల విజయంతో తెలుగు చిత్రపరిశ్రమకు చివరకుమిగిలింది అడవులు జంతువులేనా అన్పిస్తున్నది. కోతులు, ఎద్దులు, పాములు క్రమంగా కొమ్ములుతిరిగిన నటులస్థానం దురాక్రమించుకొంటున్నాయి.

చేతన చిత్రవారి కొత్తచిత్రం 'మన ఊరి మారుతి' లో శ్రీరామబంటు ఫేం 'కోతి సావిత్రి' ఒక ప్రధానపాత్ర వహిస్తున్నది. అందులో నటులెవరున్నా, ఈకోతి నటనే ప్రేక్షకులను ఎక్కువగా ఆకర్షించగలదని నిర్మాతల నమ్మకమట. మురళీమోహన్, ప్రభ, జయమాలిని, కాంతారావు తదితరులు మిగతాపాత్రలు ధరిస్తున్నారు శేఖర్ దర్శకుడు.

### సూపర్ మెన్

సినిమా పేర్లకు, అందులో వుండే కథకు పొంతన లేని పేర్లు పెట్టడం ఈ మధ్య ఫ్యాషనై పోయింది. నిన్న గత మొన్న వచ్చిన టైగర్ చూడండి. టైగర్ క్రూరజంతువు. ఇందులో టైగర్ బిరుదాంకితుడైన హీరో సాధు జంతువు హీరో పాత్రకి, టైగర్ పేరుకి పొంతన ఎట్లా కుదురుతుందో దర్శకుడికే తెలియాలి.

శ్రీ లక్ష్మి విష్ణు ప్రొడక్షన్స్ వారు క్రొత్తగా నిర్మిస్తున్న చిత్రానికి 'సూపర్

_కొరవ 10 వ పేజీలో

# కోతలరాయుడు అతుకులబొంత

తెలుగు సినిమాలలోని అలంగి తలసంపదను గుర్తించే జ్ఞానేంద్రియం నాలో లేదో, లేక ఇప్పటివచ్చే తెలుగు సినిమాలలో కళదాకా వద్దు, కనీసం 'మంచి' అన్న మాటకే స్థానమే లేదో అర్థంగాక నా మటుకు నాకు తికమకగా వుంది. సినిమాలకు సంబంధించి, టిట్లు కవిత్వానికి తప్ప నా కలం ఇంకెందుకూ పనికిరావడం లేదు. బలవంతాన నెట్టినా ఒక్క మంచి మాట, ప్రశంసావాక్యం పడడంలేదు.

పాత్రోచితదానం అని పెద్దల సుద్దు అన్నే, అర్హతోచిత సమీక్ష అనుకొంటే ఏమిక్కులేదు. అర్హానర్హతలు చూడకుండా, వచ్చిన సినిమాలన్నీ సమీక్షించుకొంటూపోబట్టే ఈ విపరీతం సంభవించిందని అన్పిస్తున్నది. ఆఖరిసారిగా, ఇన్నటి వరకు నేను విమర్శించిన సినిమాలకెల్లా పరాకాష్ఠగా, చెప్పదగిన ఈ సమీక్ష వ్రాసి, ఇంక కొంతకాలం వాటిజోలికి పోకూడదని అనుకొంటున్నాను.

సినిమాలన్నా, సమీక్షలన్నా యింత వెగటు, విరక్తి పుట్టించిన చిత్రరాజం, కొ.... కో.... కోతలరాయుడు. పేరు చూసి, లేక టైటిల్సులో తెరకోసేపాత్ర ఒకటి, అందులోనుండి తెరగారే హాస్యరసం నిండెలసిందా వుంటుంది అని ఆశపడితే, అంగట్లోని అప్రస్తు మాత్రలన్నీ ఒక్కసారే మింగుదామన్న కసి, కోరిక పుట్టించే తలనొప్పి దక్కింది.

## ప్రసాద్

ఒక హీరో _ అతగాడికి క్లబ్బుల్లో తాగి, పేకల్లో పోయే అమ్మాయిలను గలాటా పట్టించడం తప్ప ఇంకొక పని వున్నట్టు కన్పించదు. ఆ పనుడి తండ్రి సుప్రీంకోర్టు మాజీ జడ్జి అయితే, ఇద్దరు అన్నల్లో ఒకరు పోలీసాఫీసరు, ఇంకొకరు లీడరు. ఇట్లా ఎంతో మన కీర్తి వహించిన ఆ కుటుంబంలో హీరో సత్యం _ ఒక చెడ పురుగు.

ఏ దిక్కూలేని వంతులమ్మ - పద్మ - సత్యం వన్నిన వలలో చిక్కుకొంటుంది. ఆ ప్రేమ సాన్నిహిత్యంలో కడుపుకూడా తెచ్చుకొంటుంది. అయితే సత్యం ఆమెను

_కొరవ 11 వ పేజీలో




# క్షీర పెండలం

(4వ పేజీ తరువాయి)

నటి. హెచ్ 116 ఎకరాకు 15 టన్నుల పంట నిస్తుంది. హెచ్ 165 7½ నుండి 8 మాసాలకే పండుతుంది. 15 టన్నుల పంట నిస్తుంది; కొమ్మలు విస్తరించవు కాబట్టి ఎక్కువ విత్తనం వేసుకోవాలి. శ్రీవిశాఖం దిగుబడి ఎకరాకు 17 టన్నులు. శ్రీసహాయ దబుల్ సంకరజాతం. రసాయనిక ఎరువులు ఎక్కువగా తీసుకొంటుంది. వర్షాధారానికి తట్టుకోలేదు, అయితే పంటకాలం పదకొండుమాసాలు.

నాటుటకు 20 సెంటీమీటర్ల పొడవుగల మొక్కలను విత్తనంగా ఉపయోగించాలి. విత్తనం మొక్కలను క్రింది నుంచి మధ్యభాగం వరకుమాత్రం తీసుకోవడం మంచిది. ఎకరాకు అరటన్ను విత్తనం పడుతుంది; అంటే ఐదువేల మొక్కలు. 6 నుండి 8 అంగుళాల పొడవుగల మొక్కలను 3×3 అ. లేక 4×4 అడుగుల దూరంలో వర్షం సవ్యంగా వున్నప్పుడు నాటాలి. వర్షం లేనపుడు మొక్కలను మడిలో నాటి. పదిహేను రోజుల నీళ్ళు పోసి, వర్షం వచ్చినపుడు తీసి నాటుకోవలెను. మొక్కలు నాటేటప్పుడు చివరి భాగం పైకి వుండాలె.

## ఎరువులు

పశువుల ఎరువుకాక, హెక్టారుకు 470 కిలోల సూపర్ ఫాస్ఫేటు, 165 కిలోల యూరియా, 125 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేయడం లాభదాయకమని పరిశోధనలవల్ల తెలింది.

సూపర్ ఫాస్ఫేటును పూర్తిగా దుక్కిలోను; నత్రజని, పొటాష్ ఎరువులను నెల వ్యవధిలో రెండుసార్లుగాను వేయాలి.

దీనికి తెగుళ్ళున్నాయి; సస్యరక్షణకు తగిన మందులూ వున్నాయి.

## జమ ఖర్చులు

ఎకరాకు రూ 1600 లు ఖర్చు అవుతుంది; 17 టన్నులు దిగుబడివస్తే రాబడి రూ3400లు. నికరాదాయం రూ 1800లు.

ఈ పైరుమధ్య వేరుశనగ, పెసర, మినుము వేసుకోవచ్చు. వేరుశనగవల్ల ఎకరాకు రూ 600 లు, పెసర మినుము వల్ల రూ 400 లు అదనపు ఆదాయం వస్తుంది.

క్షీరపెండలం పొలంలో యూకలిప్టస్ కూడా పెంచవచ్చు ఎకరాకు 650 మొక్కలు పడుతాయి. ఆరు సంవత్సరాలకు 2½ అడుగు చుటుకొలత గలిగిన చెట్లు నరుకుటకువస్తాయి, అదేమొదలువళ్ళీ చిగిరించి చెట్లు అవుతుంది. ఆ విధంగా నాలుగుసార్లు నరుకుటకు వస్తుంది; చెట్టు 30 మొదలు 40 రూపాయలవరకు అమ్ముతుంది. సిర్పూర్ కాగితం ఫ్యాక్టరీవారు కాని, వరంగల్ రయాన్ ఫ్యాక్టరీవారు కాని కొనవచ్చు. లేకపోయినా ఇంటి సామానుకు, బండి సామానుకు వుపయోగపడుతుంది. దీనిమూలంగా ఆరు సంవత్సరాలకు 20 వేల రూపాయల ఆదాయం రావచ్చు. నెల్లూరు తాలూకా పూడిపర్తిలో శ్రీ కోడూరు రామిరెడ్డి కాల్వగట్లమీద యూకలిప్టస్ చెట్లు పెంచి, చెట్టు ఒకటికి నలభై యాభై రూపాయలకు అమ్ముకున్నారు.

క్షీర పెండలం 120 ఎకరాల సాగైతే, ఒక సగ్గుబియ్యం ఫ్యాక్టరీని ఈ సంవత్సరమే ప్రారంభించాలనే ఉద్దేశ్యం వుంది. రైతాంగం దీని సాగుకు పూనుకోవడం లాభదాయకమని సలహా. ఇసుకపాటుగా వుండే మెట్టభూములు దీనికి అత్యంత అనుకూలం. అందులో నీటి వసతి లభిస్తే అదృష్టం!

★

# కోతలరాయుడు

(9వ పేజీ తరువాయి)

చేవర్తి నిరాకరిస్తారు. ఈలోగా అతిథి ప్రియురాలు-క్లబ్ డాన్సర్ లిల్లీ వస్తుంది. సత్యానికి పరీక్ష వస్తుంది. అయితే మెదలో ఉరిత్రాడు పడ్డ తర్వాత క్లయిమాక్స్ నాటకీయంగా సాగి, సత్యం పట్టి పైలు శిక్షతో బయటపడతారు.

ఇదీ కథగా సంకథ. తెలుగు ప్రేక్షకుడికి శత్రుం అంటే ప్రేమ అని మన దర్శకుల అమూల్యాభిప్రాయం అన్న-ఈచిత్రంలో కథమూరుక్యం నిరి తరించాల్సిందేగాని, వర్ణించ వీలుకాదు.

సత్యంనోరుతెరిస్తే నీతిసైకు ఆరిచినట్టుంటుంది. ఒళ్ళంతా పుస్తె లేపోమాపో చావనున్న కుష్ఠురోగి, మీదవరి కొట్టడానికి వస్తే తప్పించుకోలేక మరికట్టుకున్న బ్రాహ్మణుకు అరిచే వెర్రితేక, హోటలు రొడ్డితలువెనుక షల్టిస్తరాకుల మీదపడి కుమ్ములాడుకొంటున్న కుక్కలగోం. — ఇటువంటివి ఈచిత్రంలో సత్యం లిల్లీల ఆటపాటలకు ఉదాహరణలు. ఇంత అసభ్యకరమైన ఉదాహరణలు చెప్పాల్సివచ్చిందంటే, ఈ చిత్రంలో మాట పాటలగోల ఎంతెంత జుగుప్సాకరంగా వుందో ఊహించుకోవచ్చు:

కర్తాలేకాదు, చిత్రీకరణకూడా అంతే ఘోరం. రచన వరకు జాగుప్సాకరం. హీరోయిన్ తనకులాను 'ఓం....' అని అరిచి చెప్పుకొనేంతటి ఎత్తుకు తీసుకుపోయాక- మాటల రచనాప్రమాణాలను ఆ రచయితకు నిమ్మోత్తి దణ్ణంపెట్టవచ్చు, మనం.


నిజానికి ఈ చిత్రంలో హీరోయిన్‌కు ఎటువంటి ప్రాధాన్యమూలేదు హీరోపక్క నప్పడు కనిపిస్తుంది- అంతే!

చిత్రమంతా అతుకుల బొంత. ఆ మాట నేను చెప్పేది కాదు దర్శకుడు ఒప్పుకొన్నది. సన్నివేశాలకు పరస్పర సమన్వయం సాధించలేక, రెండింటికి మధ్య రంగుల పలయాలు చూపి అతికించుకొన్నారు.


దర్శకుడు పాపం, ప్రతిభ లేవాడు కాదు. ఏది పాపం, ఏది పుణ్యం? ప్రతిభావంతంగా తీసిన దర్శకుడు. అయితే ఈ చిత్రంలో ఇంత దిగజారుడు ఎందుకో అర్థం కాదు.

తెలుగుసినిమాల దౌర్భాగ్యానికి, దిగజారుడుకు, రసహీనతకు, దారిద్ర్యానికి ఇంకాఇంకా ఎన్నిటికో ఈచిత్రం ఒకమచ్చుతునక.


# అనువైన పాళ్ళలో పోషక పదార్థాలు గల ఎన్.పి.కె. ఎరువు-గ్రోమోర్ 14-35-14 వాడండి







# సాటిలేని దిగుబడులను పొందండి

వేరుశనగ, ప్రత్తి, మిరప, పప్పుదినుసుల పైర్లకు అత్యవసరమైన పోషకపదార్థాలు అనువైన పాళ్ళలోగల ఎన్.పి.కె. ఎరువు- గ్రోమోర్ 14-35-14. గ్రోమోర్ 14-35-14 వాడి పైర్లనుండి సాటిలేని దిగుబడులను పొందండి.

- గ్రోమోర్ 14-35-14 లో ఫాస్ఫేటు నత్రజని కంటె 2½ రెట్లు అధికంగా వున్నందువల్ల ఎక్కువ ఫాస్ఫేటు అవసరం వున్న వేరుశనగ యితర పప్పుజాతి పైర్లకు చాల అనువైనది. అంతేకాక, ఫాస్ఫేటు లోపంవున్న భూములకు ప్రత్తి, మిరప పైర్లకు కూడ గ్రోమోర్ 14-35-14 అత్యుత్తమమైనది.
- గ్రోమోర్ 14-35-14లో అత్యధిక పాళ్ళలో వున్న నాణ్యమైన ఫాస్ఫేటు మొక్కలకు తొలిదశలో చాల అవసరమైన ఆది బలాన్ని చేకూర్చుతుంది. చీడపీడల తాకిడిని తట్టుకొనే శక్తినికూడ ఇస్తుంది.
- గ్రోమోర్ 14-35-14లో గల ఫాస్ఫేటు నీటిలో కరిగేది కాబట్టి వ్రేళ్ళకు సులభంగా అందుబాటులో వుంటుంది.
- గ్రోమోర్ 14-35-14 లోని నత్రజని వృధాకాకుండా, పైర్లకు పూర్తిగా అమోనియా రూపంలో లభిస్తుంది.




# అనువైన ఎన్.పి.కె. ఎరువు — గ్రోమోర్ 14-35-14

coromandel grumor

కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
126, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాదు-500003

FDS.CFL.786.TEL-AP

